***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
H 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 23 సెప్టెంబరు, 2017.**

# అక్రమ అరెస్టుకు ఖండన

వంశధార నిర్వాసితులను కలుసుకోవడానికి వెళ్తున్న సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి, సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సభ్యులు తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణతోసహా 10 మందిని అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయి. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీకాకుళం జిల్లా వంశధార ప్రాజెక్టు నిర్వాసితులు తమ పునరావాస సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నారు. వారికి మద్ధతుగా నిలిచిన సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి బి.కృష్ణమూర్తితోపాటు 16 మంది నాయకులను అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టారు. పాతపట్నం జైలులో ఉన్న వారిని పరామర్శించి, అనంతరం ప్రాజెక్టు నిర్వాసితులను కలవడానికి వెళ్తున్న సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు తదితరులను నవతల జంక్షన్ వద్ద అడ్డగించి అక్రమంగా అరెస్టు చేసి మిలియాపుట్టి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ప్రజాందోళనను అణచివేయడానికి ప్రభుత్వం ఇటువంటి అక్రమాలకు పాల్పడడం సరైంది కాదు. నిర్వాసితుల న్యాయమైన కోర్కెలను తీర్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

పోలీసుల నిర్బంధ చర్యలను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(వై.వెంకటేశ్వరరావు)**
సిపిఐ(యం)

**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(గుర్రం విజయకుమార్)**
సిపిఐ(యంఎల్)

**(యం.వెంకటరెడ్డి)**
యంసిపిఐ(యు)

**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్)లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ